విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌ల పంపిణీ

కామారెడ్డి రూరల్, ఫిబ్రవరి 23: కామారెడ్డి మండలం టేక్రియాల్‌లోని జడ్పీ ఉన్నతపాఠశాలలో రవి పాటిల్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఒడ్డెమ్ సందీప్, పెద్ద పోతన్నగారి రాజేశ్, పెద్ద పోతన్నగారి శ్రీకాంత్, కుర్మ మనోహర్, వడ్ల ఆనందం, సాకలి లింగం, శంషాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాచారెడ్డిలో కంటి అద్దాలు..

మాచారెడ్డి, ఫిబ్రవరి 23 : మండల కేంద్రంలో శ్రీలక్ష్మీనర్సింహ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కళ్లద్దాలను శుక్రవారం పంపిణీ చేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 13న నేత్ర వైద్య శిబిరం నిర్వహించి, కంటి వైద్యం అవసరం ఉన్న పదిమందికి ఎల్లారెడ్డిపేటలోని అశ్విని దవాఖానలో శస్త్రచికిత్స చేయించారు. ఈ నేపథ్యంలో వారితోపాటు గ్రామంలో మరో వంద మందికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మండల చైర్మన్ నవీన్‌రెడ్డి, రాంరెడ్డి, రాజిరెడ్డి, కిషన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో గేదె మృతి

రాజంపేట్, ఫిబ్రవరి 23: మండలంలోని పొందుర్తి గ్రామంలో రైతు గొల్ల శ్రీనివాస్‌కు చెందిన గేదె శుక్రవారం ఉదయం విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. గ్రామంలోని నర్సింహులుకు చెందిన వ్యవసాయభూమిలో గేదెను మేతకు తీసుకెళ్లగా..అందులో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు తగిలి మృతిచెందినట్లు బాధితుడు తెలిపాడు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

స్టాక్ రిజిస్టర్లను పరిశీలిస్తున్న ఎంపీపీ దొడ్ల నీరజ

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 23 : గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలని ఎంపీపీ దొడ్ల నీరజా వెంకట్రాంరెడ్డి అన్నారు. మండలంలోని బోర్లం క్యాంపు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం, కూరలను పరిశీలించారు. పాఠశాలకు సరఫరా అవుతున్న బియ్యం, ఆహార నిల్వలు, కూరగాయల రిజిస్టర్లను తనిఖీ చేశారు. పదో తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికతో తరగతులు నిర్వహించాలని ప్రిన్సిపాల్ పద్మకుమారికి సూచించారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

దోమకొండ, ఫిబ్రవరి 23 : దోమకొండ నుంచి ముత్యంపేట్ మీదుగా కామారెడ్డికి వెళ్లే డబుల్ రోడ్డు నిర్మాణ పనులను జడ్పీటీసీ తీగల తిర్మల్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం ముత్యంపేట గ్రామశివారులో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించి, పనుల్లో వేగం పెంచాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం ఆర్ అండ్‌బీ డీఈ శ్రీనివాస్‌తో మాట్లాడారు.

పోలియో చుక్కలపై అవగాహన కల్పించాలి

డోంగ్లీ, ఫిబ్రవరి 23: మార్చి 3వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారిణి శ్రీలేఖ సంబంధిత వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో పల్స్‌పోలియోపై శుక్రవారం శిక్షణ ఇచ్చారు. మండలంలో ఐదేండ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ సంతోషమ్మ, సీహెచ్‌వో రైసా పర్వీన్, సూపర్‌వైజర్లు రవి, లక్ష్మీయాదమ్మ, డీఈవో ఉదయ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దేశాభివృద్ధి యువత చేతుల్లో ఉంది

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, ఫిబ్రవరి 23 : దేశాభివృద్ధి యువత చేతుల్లో ఉందని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. దేశం పురోగమించాలంటే మంచి నాయకత్వం ఉండాలని, ఆ అవకాశం భారత రాజ్యాంగం మనకు ఓటు హక్కు ద్వారా కల్పించిందని పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ అంబాసిడర్లకు శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024 ఏప్రిల్ 1 నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసి తొలి అనుభూతి పొందాలన్నారు. బ్రిటీష్ కాలంలో కొందరికే ఓటు వేసే అవకాశముండేదని, కానీ నేడు భారత రాజ్యాంగం 18 ఏండ్లు నిండిన వారందరికీ అవకాశం కల్పించిందన్నారు. యువత విజ్ఞతతో ఓటు వేయాలని, దానిపైనే మీ జీవితం ముడిపడి ఉంటుందని గ్రహించాలని సూచించారు. మద్యం, డబ్బు వంటి ప్రలోభాలకు గురికాకూడదన్నారు. యువత విదేశీ మోజులో పడి అక్కడ ఇబ్బందులకు గురవుతున్నారని, మన దేశంలో పుష్కలమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో రంగనాథరావు, కళాశాల ప్రిన్సిపాల్ షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది సమయ పాలన పాటించాలి

దోమకొండ, ఫిబ్రవరి 23 : సిబ్బంది సమయ పాలన పాటించాలని రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డీఐజీ రమేశ్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని, రికార్డుల నిర్వహణ సరిగా చేయాలని సూచించారు. ఆయన వెంట దోమకొండ సబ్ రిజిస్ట్రార్ జబ్బార్ లాల్, జూనియర్ అసిస్టెంట్ వోవేజ్, అటెండర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అంబులెన్సుల పరిశీలన

బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 23: బాన్సువాడ డివిజనల్ పరిధిలో ప్రభుత్వ దవాఖానలో ప్రజలకు అందుబాటులో ఉన్న ఏడు 108, ఐదు 102 అంబులెన్స్ వాహనాలను ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్, ఆడిట్ అధికారి షేక్ ఫయాజ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనాల పనితీరు, అత్యవసర పరిస్థితుల్లో రోగుల అవసరార్థం ఉపయోగించేపరికరాల పనితీరును పరిశీలించారు. అనంతరం అత్యవసర సర్వీసులో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి లింగాచారి, 108 సిబ్బంది విజయ్, మల్లికార్జున్, ఈయంటి ప్రసాద్, శివకుమార్, 102 సిబ్బంది సుభాష్, సతీశ్, సాయులు, శ్రీను, బాన్సువాడ డివిజనల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సన్మానం

దోమకొండ, ఫిబ్రవరి 23 : దోమకొండ ఎంపీడీవోగా విధులు నిర్వర్తించి బదిలీపై మెదక్ జిల్లా చేగుంట మండలానికి వెళ్తున్న చిన్నారెడ్డిని మండల ప్రజాప్రతినిధులు, అధికారులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కానుగంటి శారదా నాగరాజు, జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, కోట సదానంద, ఇన్‌చార్జి ఎంపీడీవో తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ ఎంపీడీవోకు..

నిజాంసాగర్, ఫిబ్రవరి 23: జుక్కల్ ఎంపీడీవోగా శ్రీనివాస్ ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. నాగల్‌గావ్ మాజీ సర్పంచ్ కపిల్‌పాటిల్‌తోపాటు నాయకులు మారుతి, సాయిలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి హరీశ్ తదితరులు ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

మొబైల్ దుకాణంలో చోరీ

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 23: లింగంపేట మండల కేంద్రంలోని ఓ మొబైల్ దుకాణంలో చోరీ జరిగింది. బాధితుడు షఫీయొద్దీన్ తెలిపిన ప్రకారం.. అలీ మొబైల్ షాపునకు గురువారం తాళం వేసి వెళ్లారు. అర్ధరాత్రి సమయంలో దుండగులు దుకాణం రేకులను తొలగించి లోనికి ప్రవేశించారు. రూ.30 వేల విలువైన సామగ్రిని ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పోలీసులు వేలిముద్రలను సేకరించారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 23: నాగిరెడ్డిపేటలోని సాయిన గర్‌లో మూడేండ్లుగా విద్యుత్ సమస్య ఏర్పడుతున్నది. దీంతో అధికారులు స్పందించి 63కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేశారు. ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావుకు సమస్య విన్నవించడంతో స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారని గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు సురేందర్, శశికాంత్‌రెడ్డి, బోయిన విఠల్, పోచయ్య, హన్మాండ్లు, శేఖర్, గోపాల్‌గౌడ్, రవీందర్, కిష్టయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

కామారెడ్డి, ఫిబ్రవరి 23: జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా స్థాయి (అండర్– 14,16,18,20 బాల బాలికలకు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి దాదాపు 700 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 25న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కార్యదర్శి అనిల్ కుమార్, రంగ వెంకటేశ్వర్‌గౌడ్, వెంకటి, భాస్కర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, మోహన్ రెడ్డి, శివగౌడ్, వ్యాయామ ఉపాధ్యాయుడు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో నిర్వాహకులు, అధికారులు

పన్ను చెల్లించని వారికి రెడ్ నోటీసులు



సరస్వతీ శిశుమందిర్ ప్రిన్సిపాల్‌కు నోటీస్‌ను అందజేస్తున్న మున్సిపల్ అధికారులు

బాన్సువాడ, ఫిబ్రవరి 23: పట్టణంలో మున్సిపల్‌కు పన్ను చెల్లించని వారికి అధికారులు శుక్రవారం రెడ్ నోటీసులు అందజేశారు. ఐదేండ్లుగా మున్సిపాలిటీకి పన్నులు చెల్లించాలని చెప్పినా పట్టించుకోని వారికి రెడ్ నోటీస్ వారెంట్లను జారీ చేసినట్లు తెలిపారు. మూడు రోజుల్లో చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మొండి బకాయిలు ఉన్న వారు సుమారు 100 మంది ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో తుల శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా రాణా ప్రతాప్

మాచారెడ్డి,ఫిబ్రవరి 23 : కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా రాణా ప్రతాప్ రాథోడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ శుక్రవారం నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో గిరిజన ఆదివాసీ రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్యనాయక్, పార్టీ పాల్వంచ మండలాధ్యక్షుడు రమేశ్‌గౌడ్, మోహన్‌నాయక్, రాజునాయక్, తిరుపతి నాయక్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

బోర్లం క్యాంపు తండాలో గ్రామస్తులతో కలిసి పైప్‌లైన్ ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో బషీరుద్దీన్

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 23 : వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామస్తులకు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో బషీరుద్దీన్ తెలిపారు. మండలంలోని బోర్లం క్యాంపు తండాలో శుక్రవారం ఆయన పర్యటించారు. నీటి కొరత తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై గ్రామస్తులతో కలిసి చర్చించారు. మిషన్ భగీరథ నీరు రాని సమయంలో సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై మాట్లాడారు. దుర్గమ్మ కాలనీలో ఉన్న బోరుతో ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేసి వాటర్ ట్యాంకుకు కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. బోర్లలో మోటరు బిగించి నీటి సరఫరా చేయాలని పంచాయతీ కార్యదర్శి పరిపూర్ణకు సూచించారు. నాయకులు దొడ్ల వెంకట్రాంరెడ్డి, పాల్త్య రతన్, కొండ సాయిలు, శ్రీశైలం, శ్రీనివాస్‌రెడ్డి, భీంసింగ్, మోతీరాం, కారోబార్ వినయ్‌కుమార్, రాజప్ప తదితరులు ఉన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

రామారెడ్డి, ఫిబ్రవరి 23: అప్పుల బాధతో ఒకరు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన రామారెడ్డిలో చోటుచేసుకున్నది. ఎస్సై కొండ విజయ్ తెలిపిన ప్రకారం.. రామారెడ్డికి చెందిన లక్ష్మీపతి(55) 21వ తేదీన సైకిల్‌పై ఇంట్లో నుంచి బయటికి వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతడి ఆచూకీ కోసం వెతికారు. 22వ తేదీన గురువారం వారి పొలం వద్ద ఉన్న చెట్టుకు అతడి మృతదేహాన్ని కనుగొన్నారు. అప్పుల పాలవడంతో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై తెలిపారు. మృతుడి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

పిట్లం, ఫిబ్రవరి 23: పిట్లంలోని అయ్యప్ప స్వామి ఆలయ పదో వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుంచి అర్చన, అభిషేకం, యజ్ఞం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. రిటైర్డ్ హెచ్‌ఎం ఘనపురం బాలయ్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. ఆలయ కమిటీ సభ్యులు జగదీశ్, నర్సాగౌడ్, శశిధర్, భగవాన్, సందీప్, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు 'మలబార్' స్కాలర్‌షిప్స్

రామారెడ్డి, ఫిబ్రవరి 23: రామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 23 మంది విద్యార్థులకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో మెరిట్ స్కాలర్ షిప్ మంజూరైనట్లు ప్రిన్సిపాల్ మధుశ్రీవాత్సవ శుక్రవారం తెలిపారు. పదో తరగతి, ఇంటర్‌లో మెరిట్ సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.10వేల చొప్పున రెండు సంవత్సరాల నుంచి స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

వాహనాల తనిఖీ

రాజంపేట్, ఫిబ్రవరి 23: మండల శివారులో ఏఎస్సై గంగారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఏఎస్సై గంగారెడ్డి ద్విచక్రవాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది కృష్ణారెడ్డి, చిరంజీవులు, భాస్కర్ పాల్గొన్నారు.

పది పరీక్షలకు సన్నద్ధం

విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

కార్పొరేట్‌కు దీటుగా బోధన

ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

పెద్దకొడప్‌గల్, ఫిబ్రవరి 23: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిరోజూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు పదో తరగతి పునాది అని, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. దీంతో విద్యార్థులు కూడా క్రమం తప్పకుండా ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నారు.

మండలంలో మూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఉన్నాయి. గత ఏడాది వార్షిక పరీక్షల్లో అన్ని పాఠశాలల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సారి కూడా వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు వారాంతపు పరీక్షలను నిర్వహిస్తున్నారు. ప్రణాళికాబద్ధంగా పాఠాలు బోధిస్తున్నారు. ప్రత్యేక తరగతులతో విద్యార్థులు సబ్జెక్టుపై పట్టుదల సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. దీంతో పరీక్షలు అంటే విద్యార్థుల్లో ఉన్న భయం వీడేలా చూస్తున్నారు.

ప్రత్యేక ప్రణాళికతో బోధన..

ఎస్సెస్సీ విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికతో విద్యాబోధన సాగుతున్నది. రోజుకో సబ్జెక్టు చొప్పున ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. గణితం, ఇంగ్లిష్, భౌతిక రసాయన సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించారు. వెనుకబడిన విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు సక్రమంగా చదువుకునేలా ఇంటి వద్ద మంచి వాతావరణం కల్పించాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు.

పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఇలా..

పెద్దకొడప్‌గల్ జడ్పీహెచ్‌ఎస్ ఇంగ్లిష్ మీడియంలో బాలురు 9, బాలికలు 12మంది, తెలుగు మీడియంలో బాలురు 25, బాలికలు 15, వడ్లం జడ్పీహెచ్‌ఎస్‌లో బాలురు 13, బాలికలు 9, కాటేపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో బాలురు 5, బాలికలు 12, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బాలికలు 79మంది ఉన్నారు. మొత్తం 179 మంది విద్యార్థులు ఈసారి పదో తరగతి పరీక్షలు రాయనున్నారు.

10జీపీఏ సాధిస్తా..

మాకు ప్రస్తుతం సిలబస్ రివిజన్ చేస్తున్నారు. ఇప్పుడు నిర్వహిస్తున్న పరీక్షల్లో మంచి మార్కులు వస్తున్నాయి. వార్షిక పరీక్షలో పది జీపీఏ సాధిస్తా.

- ఎం.స్వాతి, జడ్పీహెచ్‌ఎస్, వడ్లం

ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు..

పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటిస్తూ మంచి మార్కులు సాధించడమే లక్ష్యం. - సీహెచ్.శైలజ, జడ్పీహెచ్‌ఎస్, పెద్దకొడప్‌గల్

వందశాతం ఉత్తీర్ణత కోసం కృషిచేస్తున్నాం..

పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఆన్‌లైన్ ద్వారా డిజిటల్ తరగతులను నిర్వహిస్తున్నాం. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు తీసుకుంటూ.. ఎప్పటి కప్పుడు పరీక్షలు నిర్వహిస్తున్నాం. విద్యార్థులకు సాయంత్రం వేళలో స్నాక్స్ అందజేస్తున్నాం. మా పాఠశాలలో బయోసైన్స్ ఉపాధ్యాయుడు లేక ఇబ్బందిగా ఉన్నది.

- జి.కమల, హెచ్‌ఎం, పెద్దకొడప్‌గల్

నేడు శివమాలధారుల మహాపడిపూజ

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 23: ఎల్లారెడ్డి పట్టణంలో శనివారం శివ మాలధారుల సామూహిక మండల మహాపడిపూజను నిర్వహించనున్నట్లు శివమాలధారుల సేవా సమితి సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని నీలకంఠేశ్వర ఆలయం వద్ద సాయంత్రం ఏడు గంటల నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

రేపు ఎల్లారెడ్డిలో ఉర్సు

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 23: పట్టణంలోని హజరత్ సయ్యద్‌షా అబ్బాస్‌షా రహమతుల్లా అలై దర్గా ఉర్సును ఆదివారం నిర్వహించనున్నట్లు దర్గా ముతవల్లి గులాం మహ్మద్ మహమూద్ అలీ శత్తారుల్ ఖాద్రీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం అసర్ నమాజ్ అనంతరం గుసుల్ ముబారక్‌తో ప్రారంభమయ్యే కార్యక్రమాలు మూడు రోజులపాటు కొనసాగుతాయని పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఏడు గంటలకు దీపారాధనతో కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవతం చేయాలని కోరారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపీ

వ్యాయామం చేయిస్తున్న డాక్టర్ విశాలాక్షి

నిజాంసాగర్/ పిట్లం, ఫిబ్రవరి 23: నిజాంసాగర్‌లోని విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం ఫిజియోథెరపీ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో ఎనిమిది మంది దివ్యాంగులతో డాక్టర్ అరుణ్ కుమార్ వ్యాయామం చేయించారు. ప్రతిరోజూ ఇంటి వద్ద చేయించాల్సిన వ్యాయామాలను వివరించారు. శిబిరంలో ఐఈఆర్టీ సాయిలు, సిబ్బంది పంచాక్షరి తదితరులు పాల్గొన్నారు.
పిట్లంలోని భవిత సెంటర్‌లో డాక్టర్ విశాలాక్షి 11 మంది దివ్యాంగులకు ఫిజియోథెరపీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐఈఆర్టీలు కమల్‌కిశోర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వరికి మొగి పురుగు

వరిని పరిశీలిస్తున్న ఏఈవో రాజాగౌడ్

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 23: మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగుచేస్తున్న వరికి మొగి పురుగు ఆశిస్తున్నదని వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాజాగౌడ్ తెలిపారు. లింగారెడ్డిపేట గ్రామ శివారులో సాగవుతున్న వరిని ఆయన శుక్రవారం పరిశీలించారు. మొగి పురుగు ఆశించినట్లు గుర్తించి దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. పురుగు నివారణకు ఐసోప్రతిలిన్ 200 ఎంఎల్ ఒక ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. రైతులు ప్రతిరోజూ పంటను పరిశీలించాలని, ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక వ్యవసాయాధికారులను సంప్రదించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

శిశువును అప్పగిస్తున్న 108 సిబ్బంది

గాంధారి, ఫిబ్రవరి 23: 108 వాహనంలో ఓ గర్భిణి ప్రసవించింది. 108 సిబ్బంది తెలిపిన ప్రకారం.. కంగ్టి మండలం బూర్గితండాకు చెందిన జమున చెరుకు నరికేందుకు లింగంపేట మండలంలోని మోతె గ్రామానికి వచ్చింది. శుక్రవారం ఆమె చెరుకు నరుకుతుండగా.. నొప్పులు వచ్చాయి. దీంతో వెంటనే ఆమె భర్త ప్రేమ్‌సింగ్ 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సిబ్బంది అక్కడికి చేరుకొని కామారెడ్డికి తరలిస్తుండగా.. తాడ్వాయి వద్ద నొప్పులు అధికమయ్యాయి. అంబులెన్స్‌ను రోడ్డు పక్కన ఆపి సుఖ ప్రసవం చేశారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని, వారిని కామారెడ్డి ప్రభుత్వ దవాఖానలో చేర్పించినట్లు ఈఎంటీ కమలాకర్, పైలట్ ప్రకాశ్‌రావు తెలిపారు.

ఓటరు నమోదుపై క్యాంపస్ అంబాసిడర్లకు అవగాహన

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీవో ప్రభాకర్

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 23: నియోజకవర్గంలోని క్యాంపస్ అంబాసిడర్లకు ఓటరు నమోదుపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆర్డీవో మన్నె ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలోని 14 జూనియర్ కాలేజీలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు క్యాంపస్ అంబాసిడర్లకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఓటరు బ్యాడ్జెట్ల పంపిణీ, కళాశాల క్యాంపస్‌లో